


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

1 to 7 మే 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 13 | పేజీలు :6


## సమయానికి పరీక్షలు పూర్తి చేయడంలో

# దేశంలో ఏయూ ప్రథమ స్థానం

### విద్యార్థులకు, పీజీ, ఇంజనీరింగ్ పరీక్షలు పూర్తి

### విద్యార్థులను ఉద్యోగాలకు సంసిద్ధం చేసిన ఘనత ఏయూదే




**ఏయూ న్యూస్, మే :** విద్యార్థులకు సకాలం పరీక్షలు నిర్వహించిన ఘనత ఆంధ్ర విశ్వ విద్యాలయానికి దక్కింది. ఈ విషయంలో దేశంలోని యూనివ ర్సిటీలలో ఏయూ ప్రథమ స్థానంలో నిలిచింది. 2019-20, ప్రథమ సంవత్సరం మొదటి సెమిస్టర్, రెండో సెమిస్టర్ పరీక్షలు పూర్త య్యాయి. అలాగే 2021-22 ద్వితీ య సంవత్స రం ప్రథమ, ద్వితీయ సెమిస్టర్లు సకాలంలో నిర్వహించి, విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించే విధంగా సంసిద్ధం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను సమయానికి పంపినందుకు వివిధ పరిశ్రమల యాజమాన్యం నుండి వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రశంశలందుకున్నారు. ప్రభుత్వ యూనివర్సిటీల్లో

తరువాయి 2వ పేజీలో

## ఏయూ వీసీకి గవర్నర్ జ్ఞాపిక అందజేత



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ జ్ఞాపిక అందజేశారు. రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాల ఉపకులపతులతో ఏప్రిల్ 5న గవర్నర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి ఈ జ్ఞాపిక అందజేసి అభినందించారు.

## ఏయూ వీసీ ప్రసాదరెడ్డికి అభినందనలు



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని, సింహాచలయం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యుడు, వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మే 3న మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఏయూ అభివృద్ధికి వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి కృషిని కొనియాడారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లు కల్పించి, యువతకు ఉద్యోగావకాశాలు

తరువాయి 2వ పేజీలో

## మిస్సారి స్టేట్ యూనివర్సిటీతో ఆంధ్రా యూనివర్సిటీ ఎంఓయూ




**ఏయూ న్యూస్, మే :** మిస్సౌరి స్టేట్ యూని వర్సిటీతో ఆంధ్రవిశ్వ విద్యాలయం అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజి స్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, మిస్సౌరి స్టేట్ యూనివర్సిటీ తరపున ఇండో గ్లోబల్ స్టడీస్ సిఈఓ అశోక్ కల్లంలు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కార్యక్రమం లో ఏయూ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు తదితరులు పాల్గొ న్నారు. అవగాహన ఒప్పందం లో భాగంగా ఏయూతో సంయుక్తంగా మిస్సౌరి స్టేట్ యూనివర్సిటీ విద్యార్థులకు ఉపయుక్తంగా ఎం.ఎస్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కోర్సును నిర్వహిస్తుంది. కోర్సులో భాగంగా భారత్‌లో ఒక సంవత్సరం 12 క్రెడిట్స్‌తో కూడిన కోర్సును, అమెరికాలోని మిస్సౌరి స్టేట్ యూనివర్సిటీలో మరొక 18 క్రెడిట్స్‌తో కూడిన కోర్సును చేయాల్సి ఉంటుంది. అనంతరం విద్యార్థులకు మూడు

తరువాయి 6వ పేజీలో

## మేధావుల ఖార్ఖానా ఏయూ సైన్స్ కాలేజి




ప్లేస్‌మెంట్‌లో సైన్స్ విద్యార్థులు టాప్
సైన్స్ కాలేజీలో 23 విభాగాలు
నిర్వహిస్తున్న కోర్సులు 40

ప్రధాన వార్త 4వ పేజీలో

## సెంటర్ ఫర్ నానో టెక్నాలజీ డైరెక్టర్‌గా ఆచార్య కె.రాంజీ : వీసీ అభినందనలు

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలోని సెంటర్ ఫర్ నానోటెక్నాలజీ డైరెక్టర్ గా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు కె.రాంజీ నియమితులయ్యారు. మే 6 ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి నియామక ఉత్తర్వులను ఆయన స్వీకరించారు. ఆచార్య రాంజీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పూర్వ వైస్ ఛాన్సలర్‌గా కూడా పనిచేశారు. అలాగే మెకానికల్ ఇంజినీరింగ్ హెడ్‌గాను, టెక్యూప్ ప్రోజెక్టులో విజయవంతంగా పనిచేశారు. ఈ సంద ర్భంగా ఆచార్య రాంజీ మాట్లాడుతూ తనకు అప్ప జెప్పిన బాధ్యతతో నిర్వహిస్తానన్నారు. రాంజీని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి , రిజిస్ట్రార్ వి. కృష్ణమోహన్, విభాగం ఆచార్యులు పరిశోధకులు అభినందించారు.



# ఆంధ్రా యూనివర్సిటీతో డీజీఎన్‌పి(వి) సెమినార్

## సివిల్ ఇంజనీరింగ్‌లో ఆధునిక పోకడలు, సాంకేతికతలు అనే అంశంపై సెమినార్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రా యూనివర్శిటీ, డైరెక్టర్ జనరల్ నేవల్ ప్రాజెక్ట్స్ విశాఖపట్నంతో కలిసి మే 6న నగరంలోని ఇంజనీరింగ్ ఆశావాదుల కోసం "సివిల్ ఇంజనీరింగ్‌లో ఆధునిక పోకడలు, సాంకేతికతలు" అనే అంశంపై సెమినార్ నిర్వహించింది. వైస్ అడ్మిరల్ బిస్వజిత్ దాస్‌గుప్తా, ఏవీఎస్‌ఎం, వైఎస్‌ఎం, వీఎస్‌ఎం, ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్, ఈస్ట్రన్ నేవల్ కమాండ్ ముఖ్య అతిథిగా పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ఎఫ్ఓసి -ఇన్-సి బిల్డింగ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సెల్, వర్చువల్ రియాలిటీ సెల్‌ను ప్రారంభించారు. మరియు సెమినార్ ప్రొసీడింగ్స్ జర్నల్‌ను విడుదల చేశారు. లెఫ్టినెంట్ జనరల్ హర్పాల్ సింగ్, పీవీఎస్‌ఎం, ఏవీఎస్‌ఎం, వి.ఎస్.ఎం, ఏడీసీ, ఇంజనీర్-ఇన్-చీఫ్, ఇండియన్ ఆర్మీ ప్రారంభోపన్యాసం చేశారు. ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద్ రెడ్డి ప్రత్యేక ప్రసంగం చేశారు. సెమినార్ డీఆర్‌డీఓ బోర్డర్ రోడ్స్, దేశంలోని ప్రీమియర్ సివిల్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ సంస్థల భాగస్వామ్యాన్ని చూసింది. విశాఖ పట్నంలోని వివిధ ఇంజి నీరింగ్ కళాశాలలకు చెందిన 450 మంది విద్యార్థులు సెమినార్‌లో పాల్గొన్నారు. విద్యార్థులకు క్విజ్, పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వ హించారు. విజేతలకు ఏయూ వైస్ ఛాన్సలర్, సౌకర్యాలు కల్పిం చారు. మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాక్టీసిం గ్ ఇంజనీర్లు మరియు ఆంధ్రా విశ్వ విద్యాలయంలోని వర్ధమాన ఇంజనీర్‌ల కోసం సబ్జెక్ట్ నిపుణుల నుండి జ్ఞానాన్ని పంచుకోవడం ఈ సెమినార్ లక్ష్యంగా పేర్కొ న్నారు. ఇటీవల నిర్మాణంలో ఉన్న మార్క్యూ ప్రాజెక్ట్‌లపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని, మార్పిడికి సరైన నేపథ్యంగా పరిగణ స్తామని, ఇందుకు అనుగుణంగా బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్, డి.ఆర్.డి.ఓ. బి.హెచ్.ఇ. ఎల్ చెన్నై వంటి ప్రముఖ సంస్థల నుండి పెద్ద సంఖ్యలో సీనియర్లు మాట్లాడారు. ఏయూ, మరియు దేశంలోని ప్రముఖ ప్రైవేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కంపెనీలు ఏఎఫ్‌సిఓఎన్ఎస్, ఎల్ అండ్ టి, కె.ఇ.సి ఇంటర్నేషనల్, ఎన్‌సిసి, ఐటీడీ సిమెంటేషన్స్, జి.ఎం.ఆర్. డస్సాల్ట్ సిస్టమ్స్ అమలులో ఉన్న ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ల కేస్ స్టడీలను సమర్పించాయి.



# ఏయూ వీసీ ప్రసాదరెడ్డికి అభినందనలు

▶▶ మొదటి పేజీ తరువాయి

కల్పించడం ప్రశంశనీయమని శ్రీనుబాబు అన్నారు. అలాగే వర్సిటీ విద్యార్థులకు సరిపడా వసతి సమకూర్చే విధంగా నూతన భవనాలు నిర్మాణం చేపట్టి వర్సిటీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు విద్యార్థులకు సహకారం అందిస్తున్నారన్నారు. అనంతరం వీసా ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ శ్రీనుబాబు మరిన్ని పదవులు అధిరోహించాలన్నారు. సింహాచలం ట్రస్టుబోర్డులో సభ్యుడు కావడం ఒక అదృష్టమని, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న శ్రీనుబాబు ప్రశంసించారు.

# దేశంలో ఏయూ ప్రథమ స్థానం

▶▶ మొదటి పేజీ తరువాయి

కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్, కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, కాలేజి ఆఫ్ ఫార్మా, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లాకాలేజి, మహిళా ఇంజినీరింగ్ కళాశాల, కాలేజి ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, ఐఏఎస్‌ఇ విద్యార్థులకు 2021-22లో ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ఆంధ్రా విశ్వ విద్యాలయానికే దక్కింది. ఈ ఏడాది ఆంధ్రా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 800లకు పైగా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించారు. అలాగే ఏయూ కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలసీలో 779 మందికి ఉద్యోగాలు కల్పించారు. వీరిలో క్వాలిఫై అయి కూడా మరో 121 మంది ఆఫర్ లెటర్‌ల కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వీరు ఆఫ్‌లైన్‌లో టీసీఎస్, స్టేటస్టిక్స్, ఫైజర్, సిప్లా తదితర ప్రముఖ కార్పొరేట్ సంస్థల్లో మూడు స్థాయిల్లో ఇంటర్వ్యూలు పూర్తి చేసి, నియామక పత్రాల కోసం ఎదురు చూస్తున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగంలో నూటికి నూరు శాతం ప్లేస్‌మెంట్ కల్పించిన ఘనత ఏయూకే దక్కుతుంది. ఏయూ ఆర్ట్స్ కామర్స్ కళాశాల, కామర్స్ విభాగంలో జి. సుమిత్ర, జి. హారిక, వెంకటేశ్వరరెడ్డి, కె. రాణి ప్రియాంక నలుగురు హెచ్‌ఆర్‌ఎం విద్యార్థులకు ఆదిత్య బిర్లా గ్రూపులో రూ. 9లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు లభించాయి. అలాగే ఏయూ వ్యాయామ విద్యా విభాగంలో ఇద్దరు విద్యార్థులకు కేంద్రీయ విద్యాలయంలోనూ, నేవల్ స్కూల్‌లోనూ ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఇదిలా ఉండగా కోవిడ్ మహమ్మారి తాండవిస్తున్న సమయంలో ఇంటికే పరిమితమైన విద్యార్థులకు ఆన్ లైన్‌లో తరగతులు నిర్వహించి, సరైన సమయంలో పరీక్షలు నిర్వహించిన ఘనత ఆంధ్రవిశ్వవిద్యాలయానికే దక్కింది. ఈ సందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి. వి. జి. డి. ప్రసాదరెడ్డిని పలువురు విద్యావేత్తలు ప్రశంశలు కురిపిస్తున్నారు. వర్సిటీలో అమెరికన్ కార్నర్ ఏర్పాటు చేసి, విదేశాలలో విద్య, ఉద్యోగాలకు వెళ్లే విద్యార్థులకు మార్గం సుగమం చేశారు. ఈ అమెరికన్ కార్నర్ రాష్ట్ర మూడు యూనివర్సిటీలను ఎంపిక చేయగా అందులో ఏయూ మూడోది. విద్యార్థుల పరిశోధనకు సబంధించి వివిధ లేబరేటరీలు ఏర్పాటు చేయడంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఏయూ కాలేజి ఆప్ సివిల్ ఇంజినీరింగ్‌లో హైస్టింగ్ కాంక్రీటును పరీక్షించడానికి రూ. కోటితో జపాన్ నుండి ఎఫ్ఐఎస్‌టి యంత్రాన్ని ఏర్పాటు చేశారు. రీసెర్చ్ పండితులు, స్ట్రక్చరల్ స్టీల్ అండ్ ఆర్‌సీసీ కాలమ్‌లు ఆర్‌సీసీ బీమ్‌లు, హై స్ట్రెంగ్త్ కాంక్రీట్ సభ్యులపై తమ పరిశోధన పనులకు ఈ సౌకర్యం ఉపయోగించుకుటున్నారు. వర్సిటీలో డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. దీనికి యు.జి.సి. సహకారం అందిస్తుంది.

# వేల భావాలను పలికించే శక్తి ఛాయా చిత్రానిది



**ఏయూ న్యూస్, మే :** వేల భావాలకు పలికించే శక్తి ఛాయాచిత్రానికి ఉంటుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. క్రిష్ణమోహన్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ ఫోటోగ్రఫీ డిప్లమో విద్యార్థులు ఛాయాచిత్ర ప్రదర్శను ఆయనప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తమ కెమేరా కన్నుతో వీక్షించి, బంధించిన ఛాయాచిత్రాలను తిలకించారు. బలమైన సందేశాన్ని, భావాన్ని పంపే శక్తి ఫోటోకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో జర్నలిజం విభాగాధిపతి ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, ఫ్యాకల్టీ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఏయూను సందర్శించిన పాలమూరు వర్సిటీ రిజిస్ట్రార్




**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని తెలంగాణ రాష్ట్రం పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి. పవన్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి. వి. జి. డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కుమార్‌ను ఏయూ తరపున వీసీ సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ఆచార్య పవన్ కుమార్ హ్యూమన్ జెనిటిక్స్, మైక్రోబయాలజీ విభాగాల ను సందర్శించారు. కార్యక్రమంలో హ్యూమన్ జెనిటిక్స్ విభాగ ఆచార్యులు జి. సుధాకర్ పాల్గొన్నారు.




ANDHRA UNIVERSITY ALUMNI AAA ASSOCIATION

# వర్సిటీకి సహకారం అందించడంలో ముందుంటాను



ఎన్.వి. సూర్యనారాయణమూర్తి

**ఏయూ న్యూస్, మే :** నేతి వెంకట సూర్యనారాయణ మూర్తి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో 1959లో చదివారు. సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన ఈయన పశ్చిమగోదావరి జిల్లా యల్లమంచిలి వాస్తవ్యులు. ఈయన ప్రస్తానం నైవేలి లిగ్నైట్ ప్రోజెక్టుతో కెరీర్ ప్రారంభమైంది. అలాగే హైదరాబాద్‌లోని ఏపీ పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్, భండారాలోని ఎంఇఎస్ హై ఎక్స్‌ప్లోజివ్స్ ప్రొజెక్టు, సిక్కిం, బూటాన్ సరిహద్దులు, రూర్కెలాల్ స్టీల్ ప్లాంట్‌లో పనిచేసే సందర్భంగా ఆయన దేశవ్యాప్తంగా పర్యటించారు. అనంతరం 18 సంవత్సరాలపాటు కోరమండల్ ఫెర్టిలైజర్స్‌లో పనిచేసి, వైజాగ్‌లో స్థిరపడ్డారు. ఈయన సివిల్ ఇంజినీరింగ్‌లో ప్రముఖ నిపుణులుగా పేరు తెచ్చుకున్నారు. అనేక ప్రోజెక్టులు విజయవంతంగా నిర్వహించి, అత్యుత్తమ ఇంజినీర్‌గా గౌరవింపబడ్డారు. ఫెలో ఆఫ్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇండియాలో సభ్యులుగా చేరారు. 2000 సంవత్సరంలో ఎమినెంట్ ఇంజినీర్స్ ఆఫ్ ద ఇయర్ అవార్డును అందుకొని అందరి ప్రశంశలు అందుకున్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు గౌరవ సభ్యుడు, వరల్డ్ టీచర్స్ ట్రస్ట్ వైస్ ఛైర్మన్, శ్రీసిద్ధి వినాయక, శ్రీ బాల గణపతి ఆయాలయ ధర్మకర్తగా వ్యవహరించారు. బి.పి.ఓ పాత్ర ఇండియా డైరెక్టర్‌గా పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సి.ఎస్.ఆర్ కార్యకలాపాల కోసం అతని పేరున అవార్డును ఏర్పాటు చేశారు. వివిధ ధార్మిక సంస్థలలో గౌరవ పదవులు కలిగి ఉన్నారు. 30 సంవత్సరాలు కేరీర్ తరువాత గురువు పార్వతి కుమార్ మార్గదర్శకత్వంతో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తున్నారు. ఆంధ్రా యూనివర్సిటీ కొత్త ఫార్మసీ భవనం, సంపత్ వినాయక దేవాలయ ట్రస్ట్ కోసం, వృద్ధాశ్రమం(వానప్రస్థ) అనేక పాఠశాలలు, దేవాలయాలకు ఆయన సహకారం అందించారు. తమ గురువుతో కలసి యు.ఎస్, స్విట్జర్లాండ్, అర్జెంటినా, స్పెయిన్, జర్మనీ తదితర దేశాలు విస్తృతంగా పర్యటించారు. ఆయన సతీమణి నిర్మల ప్రోత్సాహంతో తాను ఉత్సాహంగా పని చేయగలిగానని, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు, ఉన్నత స్థాయిలో ఉన్నారు. 85 సంవత్సరాల వయస్సులో పనిచేయడంలో ఉత్సాహంగా సహకారం అందించడంలోనూ, దాతృత్వంలో నూ, సామాజిక కార్యక్రమాలలో చురుకుగా వ్యవహరిస్తూ మంచి గుర్తింపు పొందారు.

### ఆంధ్ర విశ్వవిద్యాయానికి సహకారం

పూర్వ విద్యార్థుల సంఘంలో కీలక పాత్ర వహిస్తూ, హాస్టల్ నిర్మాణానికి సహకారం అందిస్తున్నారు. ఈ నిర్మాణాలను ఎప్పటికప్పుడు పరిశీలించి, సూచనలు చేస్తున్నారు. అలాగే తన అనుభవంతో విద్యార్థులకు పాఠ్యాంశ బోధన చేయడానికి తాను ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని తెలిపారు. విద్యార్థులు ఆదర్శంగా నిలిచే విధంగా తాను సహకరిస్తానని తెలిపారు.

## డిసిఎంఎస్ విభాగాధిపతిగా నరసింహారావు

### అభినందించిన వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతిగా ఆచార్య ఏ.నరసింహా రావు నియమితులయ్యారు. సోమవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి ఉత్తర్వులను స్వీకరించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య కె.రమేష్‌బాబు, ఆచార్య జాలాది రవి తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రార్‌కు విదేశీ విద్యార్థి సత్కారం



**ఏయూ న్యూస్, మే :** ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య క్రిష్ణమోహన్‌కు సత్కారం ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ను కామర్స్ మేనేజ్మెంట్ పరిశోధక విద్యార్థి అమలో సొగమగో ఇతోపియా దేశ చిహ్నం కలిగిన సాలువతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ సారధ్యంలో అకాడమిక్, అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్లుషన్స్ అనే అంశంలో సర్టిఫికేట్ ఆఫ్ స్పెషలైజేషన్ పై పరిశోధన విజయవంతంగా చేస్తానన్నారు.

## యాంత్రిక 2కె22 విజయవంతం



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ వుమెన్, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో యాంత్రిక 2కె22 సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయూ ఈసీ మెంబర్ ప్రొఫెసర్ టి. శోభశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఏడాది క్యాంపస్‌లో విద్యార్థులు పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వుమెన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్‌కె బట్టి, ఎస్ ఉదయ కీర్తి, జె. ప్రవీణ, పి. కృష్ణభారతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈసీ మెంబర్ ఆచార్య శోభశ్రీని ఘనంగా సత్కరించారు.



## సాయుధ దళాల సైనికులకు ఏయూలో డిప్లొమా కోర్సులు





**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో డిప్లొమా కోర్సు సాయుధ దళాల సైనికులు చేసేందుకు ఆన్లైన్లో సమావేశం నిర్వహించారు. ఆంధ్రాయూనివర్సిటీ క్యాంపస్లోని సిడిఎస్లో పిఆర్సి ప్రోగ్రామ్లో ఉన్న సాయుధ దళాల విద్యార్థులు భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖ ప్రతినిధి కెప్టెన్ నవతేజ్ సింగ్, సిడిఎస్లో అడ్వాన్స్ డిప్లొమా ఇన్ ఫైర్ అండ్ ఇండసీయల్సేఫ్టీ ఇంజినీరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆంధ్రా యూనివర్సిటీలో ప్రతిపాదించారు. ఈ కోర్సులకు సంబంధించి శిక్షణ పొందే వారికి పారిశ్రామిక సందర్శనలు, పరిశ్రమలోని అత్యున్నత స్థాయి ఫ్యాకల్టీల నుండి అతిధి ఉపన్యాసంతో సహా, పాల్గొనేవారికి వారి పునరావాసంలో రెండవ వృత్తిని ప్రారంభించేందుకు వీలుగా పారిశ్రామిక బహిర్గతం చే యడానికి ఉద్దేశించబడింది. రిజి స్ట్రార్ ఎయు డిజిఆర్, ఎంఓడి. జిఓఐ. వారికి అన్ని రకాల సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసా దరెడ్డి భారత సాయుధ దళాలలో పాల్గొనే వారికి అకడమిక్ పెంపుదలకు సహాకారం అందించారని అధికార్లు పేర్కొన్నారు. ఈసందర్భం గా ఎన్ నవతేజ్ సింగ్ సంతోషం వ్యక్తం చేసారు. 14 వ బ్యాచ్ పిఆర్సి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ సారి 1500 మంది సాయుధ దళాల సిబ్బందికి డిప్లొమా కోర్సు అందిస్తామని పేర్కొన్నారు. అకడమిక్ ప్రోగ్రామ్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల విజేతలకు అభినందన



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం డిపిఐఐటి-ఐపిఆర్ ఛెయిర్, సెంటర్ ఫర్ ఇంటలెక్చువల్ ప్రోపర్టీ రైట్స్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. ప్రపంచ మేధోహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏప్రియల్ 26వ తేదీన క్విజ్ పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. విజేతలకు రూ 10 వేల నగదు పురస్కారం, సర్టిఫికేట్‌లను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ప్రదానం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ ఆచార్య హనుమంతు పురుషోత్తం పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన ఏయూ విద్యార్థులు

### ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అభినందనలు



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపారు. ఏయూలోని నానో టెక్నాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ విభాగాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ఐఐటి గౌహతి నిర్వహించిన ఐఎన్‌యూఎ-ఐ2ఐ ఇండియన్ నానో ఎలక్ట్రానిక్స్ యూజర్స్ ప్రోగ్రాం లో 10 మంది విద్యార్థులు తమ ప్రాజెక్టులు ఎంపికయ్యాయి.

ఈ సందర్భంగా వీరిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. విద్యార్థులకు మార్గదర్శనం చేసిన ఇంజనీరింగ్ రసాయన శాస్త్ర ఆచార్యుడు బి.కిషోర్ బాబును అభినందించారు.

## లా కాలేజి విద్యార్థుల మెగా రక్తదాన శిబిరం

**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయం అంబేద్కర్ లాకాలేజి మ్యూట్ కోర్టు ప్రాంగణంలో ఏయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్నుఇ ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక, సేవా కార్యక్రమాలపై అవగాహన ఉండాలన్నారు. రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడడంతో పాటు, ఆరోగ్యం కూడా సమకూరుతుందన్నారు. గౌరవ అతిథులుగా రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్ హాజరయ్యారు. ఈ శిబిరంలో ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, మెడికల్ ఆఫీసర్, నాల కలేజి ఫేకల్టీ, లా కాలేజి విద్యార్థులు, స్కాలర్స్ పాల్గొన్నారు.



# మేధావుల ఖార్ఖానా ఏయూ సైన్స్ కాలేజి




**ప్లేస్‌మెంట్‌లో**
**సైన్స్ విద్యార్థులు టాప్**
**సైన్స్ కాలేజీలో 23 విభాగాలు**
**నిర్వహిస్తున్న కోర్సులు 40**
**మొత్తం విద్యార్థులు 1150 మంది**
**ప్లేస్‌మెంట్ పొందిన వారు 750 మంది**
**అత్యధిక ప్యాకేజి**
**రూ.8.5 లక్షలు(వార్షిక వేతనం)**
**విదేశీ విద్యపై ఆసక్తి చూపిన వారు 15శాతం మంది.**

ఆంధ్ర విశ్వ విద్యాలయం కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో 2021-22 విద్యాసంవత్సరంలో 23 విభాగాలకు సంబంధించి, 40 కోర్సులు నిర్వహిస్తున్నాం. అన్ని విభాగాల్లోనూ కలిసి ఈ ఏడాది 12మంది అడ్మిషన్ పొందారు. ప్రస్తుతం ప్రథమ సంవత్సరం ఆఫ్ లైన్ తరగతులు మే 3 నుండి ప్రారంభమయ్యాయి.

2021-22 విద్యా సంవత్సరంలో 1150 మంది సీనియర్ విద్యార్థులకు ప్లేస్‌మెంట్ నిర్వహించగా 750 మందికి వివిధ కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగావకాశాలు లభించాయి. కాగా మిగతా విద్యార్థులు సుమారు 15 శాతం మంది విదేశీ చదువులకు వెళ్లేందుకు ఉత్సాహం చూపుతున్నారు. ఉద్యోగాలు వచ్చినవారిలో వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు రూ.8.5 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారు.

## భారత దేశంలో సమయానికి పరీక్షలు నిర్వహించి ఏకైక యూనివర్సిటీ ఏయూ



సమయానికి పరీక్షలు నిర్వహించడంలో భారతదేశంలో ఏకైక విశ్వవిద్యాలయంగా ఆంధ్రాయూనివర్సిటీ నిలిచిందన్నారు. ఈ ఘనత వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వలనే సాధ్యపడిందన్నారు. సైన్స్ విద్యార్థులకు వారి వారి సబ్జెక్టుకు సంబంధం లేకపోయినా ప్రాజెక్టులు నిర్వహించడం, సమయానుకూలంగా తరగతులు, పరీక్షలు నిర్వహించడం వంటి కార్యక్రమాలతో వీసీ అందించిన ప్రోత్సాహం ఎనలేనిదన్నారు.

-ఏయూ సైన్స్ కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు

విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు, అనుభవమున్న పారిశ్రామిక వేత్తలతో శిక్షణ అందించామన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రోత్సాహం అందించడంతో పాటు, గురుతర బాధ్యత తనకు అప్పగించారని, ఆ బాధ్యతను చిత్తశుద్ధితో నెరవేర్చాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్ మెంట్స్ నిర్వహించేందుకు వీసీ ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. వర్సిటీ ఉన్నతాధికారులు సూచనల తోనే విజయవంతంగా ప్లేస్‌మెంట్స్ నిర్వహించాం. తాను కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్లేస్‌మెంట్ ఆఫీసరుగా చేరిన నాటి నుండి ప్రతి ఏడాది విద్యార్థులకు ప్లేస్‌మెంట్ కల్పిస్తున్నామన్నారు. ఐతే ప్రస్తుతం ఇంత భారీ స్థాయిలో ప్లేస్‌మెంట్స్ రావడం ఇదే మొదటి సారి అని, ఈ ఘనత వర్సిటీ అధికారులకే చెందుతుందన్నారు. ప్లేస్‌మెంట్‌కు వచ్చిన వివిధ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు కూడ3ఆ ఎంతో కోపరేటివ్‌గా ఉన్నారన్నారు. రీసెర్చ్ డవలప్‌మెంట్ డీన్‌గా ఎంపిక చేసిన వైస్ ఛాన్సలర్ ఎంతైనా రుణపడి ఉంటానన్నారు. చివరి వరకూ తనకు ఈ పదవి ఇస్తున్నట్లు తెలియదని, తనకు ఎంతో ఆశ్చర్యం కలిగిందన్నారు. ఇదంతా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య. పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రోత్సాహమేనన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించేందుకు సాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. ప్లేస్ మెంట్ విషయానికి వస్తే, రూ.8.5లక్షలు వార్షిక వేతనంతో నలుగురు రూ.7.25 వార్షిక వేతనంతో 23 మంది ఎంపిక కావడం విశేషమన్నారు.



-సైన్స్ కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఆచార్య కె. బసవయ్య



**పేరు : వై తేజశ్రీ**
**చదువు : అప్లైడ్ కెమిస్ట్రీ**
**ఉద్యోగం పొందిన సంస్థ : ఆకాష్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్**
**వార్షిక వేతనం : రూ.7.25 లక్షలు**
**తండ్రి : సత్యప్రసాద్, పోలీసు డిపార్ట్‌మెంట్**
**తల్లి : సుబ్బలక్ష్మి**

ఏయూలో చదవాలన్నది మా నాన్న డ్రీమ్ నేను చదివి మా నాన్న డ్రీమ్ ఫుల్‌ఫిల్ చేశాను. డిగ్రీ కూడా ఏయూలోనే చేశాను. రెండో ర్యాంకు సాధించాను. ఏయూ వీసీ గారు ఇచ్చిన ప్రోత్సాహం మరువలేనిది.



**పేరు : ఎం. మహేంద్ర**
**చదువు : ఎగ్రికల్చరల్ బోటనీ**
**ఉద్యోగం పొందిన సంస్థ : ఆకాష్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్**
**వార్షిక వేతనం : రూ.7.25 లక్షలు**
**తండ్రి : మాల్యాద్రి, వ్యవసాయం**
**తల్లి : గృహిణి**

ఏయూలో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి గారి లాంటి సమర్ధవంతమైన నాయకత్వం నాయకత్వంలో చదువుకోవడం వలనే ఇది సాధ్యమైంది. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గారు, ప్లేస్‌మెంట్ అధికారి బసవయ్య గారు ఎంతగానో ప్రోత్సహించారు. ఏయూలో చదువు పూర్తి చేసి, ఉద్యోగంతో బయటకు వెళ్లడం ఆనందంగా ఉంది.



**పేరు : సిబాని కుమారి పండా**
**చదువు : అప్లైడ్ కెమిస్ట్రీ**
**ఉద్యోగం పొందిన సంస్థ : ఆరిజన్ సైన్సెప్ ప్రైవేట్ లిమిటెడ్**
**వార్షిక వేతనం : రూ.2.75లక్షలు**
**తండ్రి : దిలీప్ కుమార్ , కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం**
**తల్లి : చబిత, గృహిణి**

ఉద్యోగం రావడం చాలా ఆనందంగా ఉంది. ఆంధ్రా విశ్వవిద్యాలయం అధికారులకు, వీసీ, ప్రిన్సిపాల్, ప్లేస్‌మెంట్ అధికారికి నా హృదయపూర్వక అభినందనలు .



**పేరు : యశ్వంత్ దుంప**
**చదువు : ఫిజిక్స్**
**ఉద్యోగం పొందిన సంస్థ : ఆకాష్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్**
**వార్షిక వేతనం : రూ.7.25 లక్షలు**
**తండ్రి : దుంప శ్రీనివాస్, టీచర్,**
**తల్లి : దివ్య గృహిణి**

ఆంధ్రా యూనివర్సిటీలో తరగతులు నిర్వహించే టైమింగ్స్ బాగున్నాయి. ఖాళీ సమయాల్లో లైబ్రరీలో గడిపేవాడిని, లైబ్రరీ నాకు ఎంతగానో ఉపయోగపడింది. ప్రొఫెసర్స్ కూడా చాలా సపోర్టివ్‌గా ఉన్నారు. ఏయూలో చదువు పూర్తి చేసుకున్న వెంటనే ఉద్యోగం రావడం చాలా ఆనందంగా ఉంది.



**పేరు : హారిక ప్రియాంక**
**చదువు : మైక్రో బయాలజీ**
**ఉద్యోగం పొందిన సంస్థ : రెడ్డీస్ ల్యాబ్**
**వార్షిక వేతనం : రూ.3.25 లక్షలు**
**తండ్రి : ఎ. భాస్కరరావు, మెకానిక్**
**తల్లి : గృహిణి**

ఏయూలో ప్లేస్ రావడం చాలా అదృష్టంగా ఫీల్ అవుతున్నాను. మంచి కంపెనీ రెడ్డీస్ లో ప్లేస్ మెంట్ రావడం నాకు, నా తల్లిదండ్రులకు చాలా ఆనందంగా ఉంది. ఏయూలో వీసీ ప్రసాదరెడ్డి సార్ సారధ్యంలో క్లాసెస్ పెరఫెక్ట్‌గా జరిగే. ప్రొఫెసర్స్ మాకు ఎంతో సపోర్టివ్‌గా ఉన్నారు.



**పేరు : ఇ. వెంకటపవన్**
**చదువు : కెమిస్ట్రీ**
**ఉద్యోగం పొందిన సంస్థ : లారస్ లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్**
**వార్షిక వేతనం : రూ.3.25లక్షలు**
**తండ్రి : ఇ.వి.వి. సత్యనారాయణ, ఎలక్ట్రీషియన్,**
**తల్లి : తిరుపతి, గృహిణి**

కోవిడ్ సమయంలో ఆన్‌లైన్ తరగతులు నిర్వహించి, పరీక్షలకు ప్రిపేర్ చేయించిన ఏయూ అధికారులకు కృతజ్ఞతలు. సమయానికి డిగ్రీ, పి.జి సర్టిఫికెట్ అందించి ఉద్యోగాలు కల్పించారు. మాకు మా కుటుంబానికి ఎంతో ఆనందంగా ఉంది.



**పేరు : షేక్ ముబీనా**
**చదువు : కెమిస్ట్రీ**
**ఉద్యోగం పొందిన సంస్థ : హెటిరో**
**వార్షిక వేతనం : రూ.2.00లక్షలు**
**తల్లి : కరీమున్నీసా బేగం**

ఏయూలో చదివితే ప్లేస్‌మెంట్ వస్తుందని అందరూ చెప్పడం వలన నేను ఓంగోలు నుండి ఇక్కడికి వచ్చి ఆంధ్రాయూనివర్సిటీలో కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్‌లో సీటు సాధించాను. అన్ని విధాలా వర్సిటీ అధికారులు ప్రోత్సహించారు. అనుకున్నట్టుగానే ఉద్యోగం రావడం చాలా ఆనందంగా ఉంది. ఇందుకు కారణమైన వర్సిటీ అధికారులకు నా కృతజ్ఞతలు



**పేరు : దండు జానకి ప్రియ సింధు**
**చదువు : కెమిస్ట్రీ**
**ఉద్యోగం పొందిన సంస్థ : ఆరిజన్ సైన్సెప్ ప్రైవేట్ లిమిటెడ్**
**వార్షిక వేతనం : రూ.2.75 లక్షలు**
**తండ్రి : సత్యనారాయణ, బిజినెస్,**
**తల్లి : సుబ్బలక్ష్మి , గృహిణి**

కోవిడ్ ప్లేస్‌మెంట్ రావడం చాలా ఆనందంగా ఉంది. ఇదే కాకుండా మరో నాలుగు ఉద్యోగాలకు కూడా సెలక్ట్ అయ్యాను. ఇదంతా యూనివర్సిటీ అధికారులు, వీసీ సర్, ప్రిన్సిపాల్‌గారు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ గారి ప్రోత్సాహం వలనే సాధ్యమైంది. వారికి నా అభినందనలు.

**పేరు : వట్టి సుమ శ్రీ**
**చదువు : జువాలజీ**
**ఉద్యోగం పొందిన సంస్థ : ఆకాష్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్**
**వార్షిక వేతనం : రూ.7.25 లక్షలు**
**తండ్రి : వీరభద్రరావు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టల్**
**తల్లి : గృహిణి**

స్టడీ పరంగా ఆంధ్రా యూనివర్సిటీ చాలా మంచి యూనివర్సిటీ, ఏయూలో ప్రొఫెసర్స్, ఫేకల్టీస్ మమ్మల్ని ఎంతగానో మోటివేట్ చేసి, కోపరేటివ్‌గా ఉండేవారు. ఈ ఉద్యోగం రావడం చాలా ఆనందంగా ఉంది.

ANDHRA UNIVERSITY
VISAKHAPATNAM

# గెలవడానికే జన్మించామనే నమ్మకంతో ముందుకు సాగండి

## న్యాయ కళాశాల విద్యార్థుల యూత్ పార్లమెంట్‌లో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి








**ఏయూ న్యూస్, మే :** గెలుపును అందుకోవడానికే జన్మించామనే నమ్మకంతో ముందుకు సాగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఏయూ న్యాయ కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయ కళాశాల విద్యార్థుల యూత్ పార్లమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భయం ఎరుగని హృదయాలు యువత సొంతమని, తాము నిర్ధేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి నిరంతరం పనిచేస్తాయన్నారు. తమ ప్రయత్నంతో అసాధ్యాలను సైతం సుసాధ్యం చేసుకుంటున్నారన్నారు. ప్రత్యక్షంగా విభిన్న అంశాలను నేర్చుకోవడం విస్తృ అవగాహనకు మార్గం చూపుతుందన్నారు. చట్టసభల్లో జరిగే కార్యక్రమాలు, చట్టాల రూపకల్పన, ఆమోదం, అమలు తదితర అంశాలపై అవగాహన పొందడానికి ఇది ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. ఏయూ న్యాయ కళాశాల ఉపరాష్ట్రపతులను, రాష్ట్రపతిని, పార్లమెంట్ స్పీకర్‌ను, కేంద్ర మంత్రులను, ఏపీలను, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను అందించిందన్నారు. కేంద్ర ఎన్నికల కమీషనర్‌గా ఏయూ పూర్వవిద్యార్థులు పనిచేసారని గుర్తుచేశారు. ఇటువంటి ఉన్నత స్థానాలకు నేటి తరం యువత ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఆచార్య డి.సూర్య ప్రకాశ రావు తదిరతులు ప్రసంగించారు.






# హాస్టల్స్ మరమ్మత్తులపై సమీక్ష

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూ న్యూస్, మే :** సమస్యల రహితంగా విశ్వవిద్యాలయం హాస్టల్స్‌ను తీర్చిదిద్దాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అన్నారు. మే 7 పాలకమండలి సమవేశ మందిరంలో ఆయన ప్రిన్సిపాల్స్, వార్డెన్‌లతో సమావేశమ య్యారు. ఏయూ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల పరిధిలో విద్యార్థులకు వసతి కల్పనపై చర్చించారు. అవసరమైన హాస్టల్స్‌కు మరమ్మత్తులు చేపట్టాల్సిన ప్రాధ్యా తను గుర్తుచేశారు. చీఫ్ వార్డెన్ల పర్యవేక్ష ణలో, బ్లాక్ వార్డెన్లు నిత్యం హాస్టల్స్‌ను సందర్శించి, పనుల ప్రగతిని పరిశీలించాలని సూచించారు. నాణ్యమైన భోజనం, వసతి సదుపాయాల కల్పనకు అధిక ప్రాధా న్యత కల్పించాలన్నారు. హాస్టల్స్‌లో అవసరమైన మరమ్మత్తులు చేపట్టడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. మర మ్మతులకు అవసరమైన వాటిని గుర్తిం చి సత్వరం చీఫ్ ఇంజనీర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మెస్‌లలో పనిచేసే సిబ్బందిపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలన్నారు. విద్యార్థు లకు అందించే భోజన నాణ్యత, రుచిలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. సిబ్బంది ఉద్దేశపూర్వకంగా నాణ్యతను దెబ్బతీస్తే క్రమశిక్షణ చర్యలకు సైతం వెనకాడవద్దని చీఫ్ వార్డె న్స్‌కు సూచిం చారు. త్వరలో విద్యార్థులు వర్సిటీ రానున్నారని వారు వచ్చే సమయానికి పూర్తిస్థాయిలో హాస్టల్స్‌ను సిద్ధం చేయా లన్నారు. హాస్టల్స్‌లో అనధికార వ్యక్తుల ప్రవేశాలు పూర్తిగా నిలువరించాలని సూచించారు. సెక్యూరిటీ వ్యవస్థను బలోపేతం చేస్తామన్నారు.



# ఈ వారం డాక్టరేట్లు

## హెచ్ఆర్ఎం విభాగంలో త్రినాథ్‌కు డాక్టరేట్




**ఏయూ న్యూస్, మే(1-7) :** ఆధ్రాయూనివర్సిటీలో హ్యూమన్ రిసోర్స్ మేనేజిమెంట్ విభాగంగా మాదాబత్తుల త్రినాథ్‌కు డాక్టరేట్ లభించింది. ఈయన పెర్‌ఫార్మెన్స్ మేనేజిమెంట్ సిస్టమ్ ఇన్ మేన్యుఫేక్చురింగ్, ఎ కేస్ స్టడీ ఇన్ హిందుస్తాన్ ఎట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ మేరకు త్రినాథ్‌కు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు.

## ఇంగ్లీషు విభాగంలో లక్ష్మనాయుడు రెడ్డికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే(1-7) :** ఆధ్రా యూనివర్సిటీలో ఇంగ్లీషు విభాగంలో లక్ష్మనాయుడు రెడ్డికి పీహెచ్‌డీ లభించింది. ఈయన సెలెక్ట్ వర్కింగ్ ఆఫ్ ఇండో ఆంగ్లియన్ ప్రోస్ రైటర్స్ ఎ. థెమటిక్ స్టడీ విథ్ స్పెషల్ రిఫరెన్స్ టు మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,చక్రవర్తి, రాజగోపాలాచారి అనే అంశంలో పరిశోధన చేశారు. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి లక్ష్మనాయుడుకు పీహెచ్‌డీ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు.

## ఎకనమిక్స్ విభాగంలో దివ్య రేఖకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆధ్రాయూనివర్సిటీలో ఎకనమిక్స్ విభాగంలో దివ్య రేఖకు పీహెచ్‌డీ లభించింది. ఈమె ఎ స్టడీ ఆఫ్ ది ఇంపేక్ట్ ఆఫ& సర్వ శిక్ష అభియాన్ ఆన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ విత్ ఎ స్పెషల్ రిఫరెన్స్ టు విశాఖపట్నం డిస్ట్రిక్ అనే అంశంపై పరిధోధన చేశారు. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి దివ్య రేఖకు పీహెచ్‌డీ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు.

## పర్యావరణ విభాగంలో గాయత్రికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆధ్రాయూనివర్సిటీలో పర్యావరణ విభాగం లో కల్లూరి గాయత్రికి పీహెచ్‌డీ లభించింది. ఈమె సీజనల్ ఎసెస్‌మెంట్ ఆఫ్ ఫిజికో కెమికల్ అండ్ హేవీ మెటల్ ఎనాలసిస్ ఆఫ్ గ్రౌండ్ వాటర్ అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి దివ్య రేఖ కు పీహెచ్‌డీ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు.





# స్టార్టప్‌లతో యువత ముందుకు రావాలి

## రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**ఏయూ న్యూస్ మే:** ద్యార్థులు నవ్య ఆలోచన లతో స్టార్టప్‌లను ప్రారంభిం చాలని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ



అమర్ నాథ్ అన్నారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వ హిస్తున్న ఆరోరా 2022 కల్చరల్ ఫెస్ట్‌ను ఆయన ప్రారంభించారు. అనం తరం మాట్లాడుతూ యువ త తమ పూర్తిసామర్థ్యా లను, మేధస్సును ప్రస్ఫుటం చేస్తూ నూతన ఆవిష్కరణలు జరపాల న్నారు. స్టార్టప్‌లను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద త్తున ప్రోత్స హించడం జరు గుతోంద న్నా రు. విద్యార్థుల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి విశేష కృషిచేసు ్నార న్నారు. యువతకు పెద్దెత్తున ఉపాధి కల్పన చేసే దిశగా పని చేస్తున్నా మన్నారు. ఆంధ్రవిశ్వ



విద్యాలయం ఖ్యాతి ఖండాత రాలను తాకిందన్నారు. ప్రపం చంలో ఏ మూల కు వెళ్లినా ఆంధ్రవిశ్వవిద్యా లయం పూర్వ విద్యార్థులు మనకి దర్శన మిస్తారన్నారు. ఇటువంటి ప్రతి ష్టాత్మక విశ్వవిద్యాల యంలో చదువు కోవడం మీకు లభించిన గౌరవమన్నారు. దీనికి సద్వినియోగం చేసుకుంటూ ఉన్న తంగా రాణించాలని సూచించారు.

కార్యక్రమంలో కొండా రాజీవ్ గాంధీ, స్టూడెంట్ కన్వీనర్ పూడి సాయి చరణ్, కన్వీనర్ ఆచార్య ఎన్.విజయ్ మోహన్, డాక్టర్ ఎన్.ఎం యుగంధర్, డాక్టర్ పల్లవి, సిఎస్ఓ మహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## మిస్సౌరీ స్టేట్ యూనివర్సిటీతో ...

▶▶ మొదటి పేజీ తరువాయి

భాగంగా భారత్‌లో ఒక సంవత్సరం 12 క్రెడిట్స్‌తో కూడిన కోర్సును, అమెరికాలోని మిస్సౌరి స్టేట్ యూనివర్సిటీలో మరొక 18 క్రెడిట్స్‌తో కూడిన కోర్సును చేయాల్సి ఉంటుంది. అనంతరం విద్యార్థులకు మూడు సంవత్సరాలు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ చేసే అవకాశాన్ని సైతం పొందుతారు. తక్కువ ఖర్చుతో అత్యంత డిమాండ్ కలిగిన ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కోర్సును చేసే అవకాశం భారతీయ విద్యార్థులకు కలుగుతుంది.

# ఎంపీఇడీ ఫస్ట్ ఇయర్ తరగతులు ప్రారంభం



**ఏయూ న్యూస్, మే:** ఆంధ్రవిశ్వవిద్యాల యం మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ( ఎ.పి.ఇడి . ) తరగతులు ఆఫ్ లైన్ విధానంలో ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఏయూ డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవిని పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు . అనంతరం తరగతులు నిర్వహణ, ప్రాక్టికల్స్, క్రమశిక్షణ తదితర వివరాలు తెలియ జేసారు. అలాగే ఏయూ వ్యాయామ విద్యా విద్యావిభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఏయూ స్టూడెంట్ ఎఫైర్స్ డీన్ ఆచార్య ఎన్ . విజయ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తొ పాటు ప్రతిభ పాదించే విధంగా క్యాంపస్లో ఉండాలన్నారు . అలాగే మిడ్ ఎగ్జామ్ త్వరలో జరుగుతున్న నేపథ్యంలో ఎ అందరూ పరీక్ష రాయాలని ఇప్పటికే ఆన్లైన్ లో తరగతులు భోధన జరిగిందని, ప్రధ మ సంవత్సరం సెమిస్టర్ పరీక్షలకు ప్రిపేర్ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసుదేవ రాజు. డాక్టర్ విజయలక్ష్మి , డాక్టర్ సత్యనారాయణ, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతకు చైతన్య స్ఫూర్తి...అల్లూరి జీవితం

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, మే:** దేశభక్తిని ప్రోదిగొల్పుతూ యువతకు నిత్య చైతన్య స్ఫూర్తిని రగిలించే శక్తి అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర కు ఉందని ఏయూ వీసీ ఆచార్య పి. వి. జి. డి ప్రసాదరెడ్డి అన్నారు. శనివారం ఏయూ సెంటర్ ఫర్ అల్లూరి సీతారా మరాజు హిస్టరీ అండ్ ట్రైబల్ స్టడీస్' లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయ న పాల్గొన్నారు. అల్లూరి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లా డుతూ స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అల్లూరి చూపి న తెగువ, పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శంగా నిలుస్తా యన్నారు. రిజి స్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణ మోహన్ మాట్లా డుతూ స్వప్రయోజ నాలు ఆశించ కుండా, ప్రజా సంక్షేమం కోసం, దేశ అభ్యున్నతికి పాటుపడిన నాయకులుగా అల్లూరి సీతారామరాజు నిలుస్తారన్నా రు. పరిమిత వనరులతో ప్రజలను సమైక్య పరచి స్వాతంత్ర్య పోరాటం జరిపిన యోధునిగా అల్లూరి సీతారా మరాజు నిలుస్తార న్నారు. కార్యక్ర మంలో న్యాయ కళాశాల ప్రిన్సి పాల్ ఆచార్య వి.విజయలక్ష్మి, ఆచార్య కె.సీతామాణ ిక్యం, పరిశోధకులు పాల్గొన్నారు.



# ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నికల్, కల్చరల్ ఫెస్ట్

## ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు

**ఏయూ న్యూస్, మే:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 7,8 తేదీలలో టెక్నికల్, కల్చర్ ఫెస్ట్ 'అరోరా 2022'ను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో వివరాలు వెల్లడిం చారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ప్రతిభను ప్రోత్సహించే విధంగా ఈ ఫెస్ట్ నిర్వహణ జరుగుతోందన్నారు. శని, ఆది వారాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు న్యూక్లాస్‌రూమ్ కాంప్లెక్స్‌లో ఆర్టిఫీషి యల్ ఇంటెలిజెన్స్, ఐఓటి వర్క్‌షాప్, మెకట్రానిక్స్, సివిల్ డిజౌన్ తదితర అంశాలపై విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తారన్నారు. సాయంత్రం 5 గంటల నుంచి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులే నిర్వాహకులుగా, విద్యార్థుల భాగస్వామ్యంతో ఈ కార్య క్రమం చేపట్టడం జరిగిందన్నారు. తొలిరోజు కార్యక్రమాన్ని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌లు ప్రారంభిసా రన్నారు. రెండవ రోజు కార్యక్రమానికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి



ప్రసాదరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. టెక్నికల్ పోటీలు 300 మంది, కల్చరల్ పోటీలకు వెయ్యిమందికిపైగా విద్యార్థులు భాగస్వాములు అవుతున్నా రన్నారు. ఏయూతో పాటు ఇతర ఇంజ నీరింగ్ కళాశాలలకు చెందిన వేలాది మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. కోవిడ్ అనంతరం ఇటువంటి భారీ కార్యక్రమానికి ఏయూ వేదికవుతోం దన్నారు. కార్యక్రమ వివరాలతో కూడి న పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలోకన్వీనర్ అచ్యా ఎన్.విజ యమోహన్, ఆచార్య ఎన్.ఎం యుగంధర్, స్టూడెంట్ కన్వీనర్ పూడి సాయి చరణ్ ప్రసంగించారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422